ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియా అన్నారు. వార్డు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులతో శుక్రవారం ఆమె తన కార్యాలయంలో సమావేశమయ్యారు. వడ్డీ మాఫీ 2024 మార్చి 31 వరకూ ఉంటుందన్నారు. గతంలో వడ్డీ చెల్లించి ఉంటే పన్నులో సర్దుబాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఎక్కువ మంది వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు.

పారిశుధ్య కార్మికులకు రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-పలాస : పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు 549 జీవో ప్రకారం కార్మికులకు రెగ్యులర్ చేయాలని శుక్రవారం ఆల్ ఇండియా మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ఆసుపత్రి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగవంశము పార్వతి, పదాల జ్యోతి మాట్లాడుతూ ఒప్పంద కార్మికులను క్రమబద్ధికరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఎన్నివచ్చినా అధికారులు మారుతున్నారు తప్ప పనిచేసే తమ బ్రతుకులు మారలేదని వైసీపీ ప్రభుత్వంగానీ గత ప్రభుత్వంగాని న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఈకార్యక్రమంలో ఏఐసీసీటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డి.శ్రీనివాస్ ధనలక్ష్మి, శ్రీను, సెక్రెటరీ రవణ, పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర-మందస : మహిళలు వైఎస్ఆర్ చేయూత ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎపిఎం గొడబ ప్రసాదరావు అన్నారు. శుక్రవారం కిల్లోయి గ్రామంలో వైఎస్ఆర్ చేయూత లబ్ధిదారుల సమావేశం నిర్వహించిన అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన ప్రభుత్వం చేయూత నాలుగో విడత నిధులు మీ లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నారని, ఈనిధులతో మహిళలు కిరాణా, కూరగాయాలు, డైరీ తదితర వ్యాపారాలు చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో వివోఏ సుశీల, లత, చేయూత లబ్ధిదారులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ధరఖాస్తులు

విశాలాంధ్ర-రణస్థలం : మండలం, కొండములగాంలోగల ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవడానికి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. చివరి తేదీ ఈనెల 31/03/24 కాగా, ప్రవేశపరీక్ష తేది 21/04/24 కానుంది. (వెబ్సైట్ అడ్రస్ ఏపీఎంఎస్.ఏపీ.జీవోవీ.ఇన్) ఐదవ తరగతి చదువుతున్న అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆమదాలవలస: బస్సు ఢీకొని స్థానిక వెంగళ రావు కొలనీకు చెందిన శెట్టి రమణ (55) అక్కడక్కడే మృతి చెందాడు. ఆమదాలవలస గేటు మలుపు (ఇందిరా గాంధీ విగ్రహం వద్ద) ఈ ప్రమాదం శుక్రవారం ఉదయం సంభ వించింది. కొత్తూరు నుండి శ్రీకాకుళం వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆమదాలవలస గేటు మలుపు వద్ద ఎదురుగా ఉన్న టీ షాపు నుండి వస్తు బస్సు కు తగిలి క్రిందికి పడి పోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈయన కు భార్య అనురాధ ఒక కుమారుడు ఉన్నా రు. ఈయన పంతులు పేట ఐదో వార్డుకు చెందిన వ్యక్తి. పదేళ్ల కిందట వివాహం జరిగిన తర్వాత పాత ఆమదాలవలస అత్తవారింటికి ఇల్లరికం వచ్చారు. వెంగ ళరావు కాలనీలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. స్థానిక ఎంపిడివో కార్యాల యం సమీపంలో సైకిల్ రిపేర్ వర్క్ చేసు కుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల సైకిల్ రిపేర్ వర్కులు లేక పెయింట్లు వేసేందుకు వెళ్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంటికి ఆధారమైన ఈయన మృతి కుటుం భానికి తీరని లోటు. విషయం తెలుసుకున్న ఆమదాలవలస పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచానామ నిర్వహించారు. పోస్టు మార్టం నిమిత్తం శ్రీకాకుళం కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఆమదాలవలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిమళించిన మానవత్వం

అనాధ వృద్ధుడిని గ్రీన్ ఆర్మీ అనాథాశ్రమానికి తరలింపు

విశాలాంధ్ర-పలాస : ఆర్థిక ప్రయోజనాల తప్ప మానవ సంబంధాలు కరువుతున్న నేటి రోజుల్లో మానవత్వం పరిమళించింది. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు నిత్యం శ్రమిస్తున్న గ్రీన్ ఆర్మీ బృందం ఒక అనాథ వృద్ధునికి చేదోడునందించి అండగా నిలబడింది. వివరాల్లోకి వెళ్తే.. పలాస మండలం తర్లాకోట బస్టాండ్ ఆవరణలో తిండి, బట్ట లేక గత కొన్నిరోజులుగా విగత జీవిగాపడి ఉన్న వృద్ధుడిని స్థానిక ముస్లిం కుటుంబాలు చూసి చలించిపోయి ఆ వృద్ధునికి భోజనం పెట్టి ఆకలి తీర్చారు. వృద్ధుని ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోవడంతో అక్కడే నివాసముంటున్న గ్రీన్ ఆర్మీ సభ్యులు హుస్సేన్ వృద్ధుని పరిస్థితి గ్రీన్ ఆర్మీ సభ్యులు బృందానికి సమాచారం ఇవ్వడంతో వారు స్పందించి ఆ వృద్ధునికి వైద్య చికిత్స అందించి కోసంగిపురంలో ఉన్న అనాధాశ్రమంనకు తరలించారు. సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ సమాజంలో నిరాధరణకు గురయ్యే వ్యక్తులను కాపాడి, మానవతా దృక్పదంతో రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు డి.మహరణ, గ్రీన్ ఆర్మీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, కార్యదర్శి బి.టి.రావులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తాం... సహకరించండి

కాంగ్రెస్ నాయకులు డా.జీవీని కలిసిన శివాజీ

విశాలాంధ్ర-పలాస :పలాస నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని తమకు సహకరించాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జితేశ్వరావును మాజీ మంత్రి గౌతు శివాజీ కోరారు. శుక్రవారం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై డాక్టరు దువ్వాడ జీవితేశ్వరరావుతో మాజీ మంత్రి గౌతు శివాజీ చర్చించారు. నియోజకవర్గంలో రాజకీయాలు వ్యక్తిగతంగా తీసుకొని కక్షసాధింపు చర్యలపై విస్తృతంగా శివాజీ చర్చించారు. రాబోయే రోజుల్లో అందరం కలిసి కరోనా మహమ్మారిలా కబ్జాలు పెరిగిపోయాయని ప్రభుత్వం మారిన కబ్జాలు కోరులు యధాతధమని వారిని అరికట్టే విధంగా రాబోయే రోజుల్లో దృష్టి సారించాలని అభిలశించారు. డాక్టర్ జీవితేశ్వర రావు సానుకూలంగా స్పందిస్తూ రానున్న రోజుల్లో వివిధ ప్రజల భాగస్వామ్యంతో కబ్జాదారులను తరిమికొట్టి పర్యావరణంను, ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు కలిసికట్టుగా పోరాటం చేద్దామని తెలిపారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జలుమూరు : ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు, బస్టాండ్సు రైల్వే స్టేషన్లో నిర్వహించబడుతుందని వైద్యాధికారి డా.టి. శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ టి శ్రీకాంత్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశాలను సమావేశ పరిచి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంట్లో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరముల పిల్లలందరికీ ఈనెల 3వ తేదీన జరగబోయే పోలియో చుక్కలు కార్యక్రమంలో పోలీయో చుక్కలు వేయించాలన్నారు. ప్రయాణంలో ఉన్నవారికి బస్టాండ్లో రైల్వే స్టేషన్ లో పోలియో చుక్కల కేంద్రములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటుక బట్టీలు కట్టడాలు వ్యవసాయ కూలీలు సంతలలో మరియు మురికివాడలో రాళ్ల కొట్టే పిల్లలకు కూడా మొబైల్ టీం ద్వారా వేయించబడుతుందన్నారు. 3వ తేదీన రాని పిల్లలకు మరలా ఇంటింటికీ వెళ్లి 04/03/2024 తేదీన 05/03/2024 తేదీన మొత్తం పిల్లలు 2,843, బూత్‌లు 18 కాగా, టీమ్‌లు 39 మందితో చుక్కలు వేయబడుతుందన్నారు.

ఎమ్మెల్యే అశోక్, ఎంపీ రామ్మోహన్‌నాయుడును గెలిపించాలి

ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర-కవిటి: రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అశోక్, ఎంపీ రామ్మోహన్‌నాయుడు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆమె తేదేపా నాయకులతో కలసి డిజి పుట్టుగ పంచాయతీ పరిధిలో జల్లుపుట్టుగ, డీజీ పుట్టుగ గ్రామాలలో పర్యటించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి అధికార వైసిపి వైఫల్యాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో మరో మారు ఎమ్మెల్యేగా అశోక్ బాబు, ఎంపీగా కింజరపు రామ్మోహన్‌నాయుడుని రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి రమణ, మణిచంద్రప్రకాష్, బెందాళం తిరుమలరావు, బార్ల చినబాబు, జల్లు సుబ్బారావు, కే.లక్ష్మి, రోయ్యి భాగ్యశ్రీ, భావన రాధిక, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, కవిటి మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, వివిధ అనుబంధ సంస్థలు, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయంలో కళాశీ సంఘం పాత్ర ఎనలేనిది : ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర-సోంపేట : ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి ప్రతి ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీ విజయంలో కళాశీ సంఘం పాత్ర ఎనలేనిదని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా సోంపేట పట్టణంలో శుక్రవారం కళాశీ సంఘం భవనంలో కళాశీలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం కుటుంబ సభ్యులుగా పార్టీకి అందిస్తున్న సేవలు ఎనలేనివని అన్నారు. రాబోవు ఎన్నికల్లో తన మూడో విజయానికి మీరంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలన విధ్వంసానికి పరాకాష్టగా మారిందని విమర్శించారు. ఇటువంటి పాలన ఈ రాష్ట్రానికి అవసరం లేదని స్పష్టమైన అభివృద్ధి, సంక్షేమంతో కూడిన తెలుగుదేశం పాలన త్వరలో రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశీ సంఘ అధ్యక్షుడు రెల్ల లోకనాథం, తేజేశ్వరరావు, మరిడి రాము, దినేష్, మాజీ జెడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు బీన ఆనంద్, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, చిత్రాడ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్‌విజె కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు మొదలైన పరీక్ష మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలొ మొత్తం 250 మంది విద్యార్థులకు గాను 17 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఎస్వీజే కళాశాలలో 153 మంది విద్యార్థులు గాను 6 గురు విద్యార్థులు గైహాజరయ్యారు. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షలు మార్చి 2న ప్రారంభంకానున్నాయి.

ఇచ్ఛాపురం : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రారంభమైయ్యాయి. మొదటి రోజున ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు, ఒడియా, హిందీ సబ్జెక్టుల పరీక్షలను షెడ్యూల్ ప్రకారం ఆయా కేంద్రాల్లో నిర్వహించారు. మొత్తం 1033 మందికి గాను 36మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డి.ఓలుగా ఏ.రామి నాయుడు, భవితకుమారి, డి. అనసూయ, పద్మనాభ చౌదరిలు వ్యవహరించారు. తొమ్మిది గంటల సరికి కళాశాలల వద్ద గేట్లను మూసివేసారు. సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని కేంద్రంలో 239మందికి గాను 9మంది, కాదాలక్ష్మికాంతం మున్సిపల్ బాలికోన్నత పాఠశాల కేంద్రంలో 216మందికి గాను ఏడుగురు, ఆదిత్య కళాశాలలో 231మందికి గాను 11మంది, స్వర్ణభారతిలో 347కు గాను తొమ్మిది మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని ఆయా కేంద్రాల ఛీఫ్‌లు నవ్యశ్రీ, శంకర్‌ప్రసాద్, కె.వి. చౌదరి, టి.వి.ఆర్కే హారతిలు తెలిపారు.

ఎన్నికల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఉంచాలి
- కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ వారి ఛాంబర్ లో ఎన్నికలపై పోలీస్, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్ మరియు ఇన్కమ్ ట్యాక్స్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా అటవీ శాఖా అధికారిణి నిషాకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న నిఘా వివరాలపై ఆరా తీశారు. అనంతరం జిల్లాలో ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా అధికారులు అన్ని విధాల సిద్ధంగా ఉండాలన్నారు. శ్రీకాకుళం జిల్లా సరిహద్దు ప్రాంతాలు ఒరిస్సా అనుకొని ఉండడంతో అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ లనిర్వహణ పై ఆరాతీశారు, జిల్లాలో ఎక్కడా డబ్బు, మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో అక్రమ రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని చెక్ పోస్ట్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వీఎస్టీ, తదితర అన్ని రకాల టీమ్లు యాక్టివేట్ కావాలన్నారు. చెక్ పోస్టులలో సీజ్ చేసిన వివరాలను ప్రతిరోజు రిపోర్టు రూపంలో అందించాలన్నారు. పోలీస్, ఇన్కమ్ ట్యాక్స్, ఎక్సైజ్ శాఖ, సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎక్కడా డబ్బు, మద్యం, డ్రగ్స్, ఇతర యాంటీ సోషల్ ఐటమ్స్ అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగానే అక్రమ రవాణా జరిగే అవకాశాలున్న నేపథ్యంలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ అక్రమ రవాణాని అరికట్టాలన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. తద్వారా పనులు సులభతరం అవుతాయని, అలాగే జిల్లా సరిహద్దుల్లో నిఘా చాలా అవసరమన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎం గణపతి రావు, అడిషనల్ ఎస్పీ ప్రేమ్ కాజల్, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, ఇన్కమ్ ట్యాక్స్ ఆఫీసర్ నాగరాజు, డిటీఓ చంద్రశేఖర్ రెడ్డి, సి సెక్షన్ సూపరెంట్ కుర్మా రావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి శుద్ధి ప్లాంట్ పనులు మొదలుపెట్టాలి

కమీషనర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-శ్రీకాకుళం : నగరంలోని వాంబే కాలనీలో వద్ద మురుగు నీటి శుద్ధి ప్లాంట్ పనులను తిరిగి మొదలు పెట్టేందుకు త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని కమీషనర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. సంబంధిత సూపరింటెండెంట్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం పి.గణపతి, మున్సిపల్ ఇంజనీర్ పొగిరి సుగుణాకర్ ఇతర సిబ్బందితో కలసి ఆమె నగరంలో పర్యటించారు. నగరంలోని మిర్తిబట్టితో పాటు ఆదివారంపేట నుంచి కలెక్టరేట్ వరకు నదికి ఓ వైపున ఉన్న ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీటి కాలువలను వాంబేకాలనీ వద్ద నిర్మించే మురుగు నీటి నిల్వ బావి(స్లంపు) వద్దకు చేర్చి, అక్కడి నుంచి పైపులైను ద్వారా పొన్నాడ కొండ వద్ద నిర్మించే శుద్ధి కేంద్రానికి తరలించి, అక్కడ మురుగునీటిని శుద్ధి చేసి అనంతరం నదిలో విడిచిపెట్టెందుకు ప్రోజెక్టు మంజూరయ్యిందని ఆమెకు అధికారులు తెలిపారు. దీంతో పాటు మురుగునీరు శుద్ధి చేయడం ద్వారా వచ్చిన వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేయాలనే ఉద్దేశంతో మొదటి దశ పనులు మొదలుపెట్టామని, అవి పూర్తయితే రెండో దశలో నదికి రెండో వైపున ఉన్న గుజరాతీపేట, పి.ఎన్. కాలనీ పరిసర ప్రాంతాల మురుగు నీటిని గుజరాతీపేట వద్ద మరో శుద్ధి కేంద్రం నిర్మించి అక్కడికి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. పలు మ్యాపులను పరిశీలించిన ఆమె వీటిని త్వరిత గతిని పూర్తి చేసుందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆదివారం పేట వద్ద, డే అండ్ నైట్ జంక్షన్, తురాయి చెట్టు వీధి, కనక దుర్గ గుడి వద్ద గల ఫ్లడ్ గేట్లు, డ్రైనేజి అవుట్ లెట్లను పరిశీలించారు.

సచివాలయ వీఆర్వో ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస పురపాలక సంఘ పరిధి లోని సచివాలయంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న బాగాది కృష్ణ కిషోర్ ఎలుకల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. శుక్రవారం సచివాలయంలో విధులు నిర్వహించుకుని భోజనానికి ఇంటికివచ్చే సమయంలో ఈ అఘాయిత్యా నికి పాల్పడి నట్లు తండ్రి తేజేశ్వరరావు ఆముదాలవలస పోలీసులకు ఫిర్యాదు చేశారు. సచివాలయంలో జరిగిన ఒత్తిడి కారణంగానే తన కుమారుడు ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కృష్ణకిషోర్‌ను శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఇదిలాఉండగా పోలీసులు వాణిజ్య సముదాయంలో ఉన్న సచివాలయానికి చేరుకొని విషయాలు ఆరా తీశారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

తాళ్లవలస పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం తాళ్లవలస ప్రభుత్వ పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు శుక్రవారం ఆకస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా అకడమిక్ రికార్డ్సను, హాజరు పట్టిన తనిఖీ చేశారు. అలాగే ఇప్పటివరకు విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రబట్టారు. ఆయనతో పాటు స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

గొదలాం గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర పంచాయితీ గొదలాం గ్రామంలో నందన్న 56 వార్షిక సందర్భంగా, శుక్రవారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు శివశక్తి యువజన సంఘం అధ్యక్షులు పిలక ధనుంజయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా కబడ్డీ అని అన్నారు. శరీర దారుఢ్యానికి క్రీడాకారులలో ఐకమత్యానికి స్నేహానికి, మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పోటీల్లో 16 జట్లు పాల్గొన్నాయి గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి 15000 రూపాయలు షీల్డ్, ద్వితీ బహుమతి పదివేల రూపాయలు షీల్డ్ , తృతీయ బహుమతి 7000 రూపాయలు షీల్డ్, చతుర్ద బహుమతి 7000 రూపాయలు షీల్డ్ అందిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం జరిగే పోటీల్లో కొండాపూర్- ఉదయపురం, అయోధ్య పురం- శివరాంపురం, రాయవలస -కొత్తపేట జట్లు పోటీపడ్డాయి. ఈ టోర్నమెంట్లో రెఫరీలుగా కె.గవరయ్య పి. శివాజీ,పి.లచ్చయ్య, ప్రసాద్, బి.నారాయణ డి. మల్లేష్ వ్యవహరిస్తారని నిర్వాహకులు తెలిపారు.

యువత... మేలుకో...

- ఓటు హక్కు వినియోగించుకో...!
- వైసీపీ పాలనలో అంతా అవినీతిమయం చేశారు
- అభివద్ధిపై మంత్రి ధర్మాన చర్చకొస్తారా?
- వైసీపీ నాయకులపై ధ్వజమెత్తిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర-అరసవల్లి : యువత మేలుకో... ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకో... వైసీపీ నేతల ఒత్తిళ్లకు లొంగిపోవద్దంటూ శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడును సిక్కోలు యువతకు పిలుపునిచ్చారు. నగరంలోని 80 అడుగల రోడ్డులో టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహనరెడ్డి పాలనలో యువత నిర్వీర్య మైందన్నారు. ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మడమ తిప్పేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ సకాలంలో అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని చెప్పారు. విద్యార్థులు డబ్బులు చెల్లించి సర్టిఫికేట్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విదేశీ విద్యను కూడా రద్దు చేశారని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భతి రూ. మూడు వేలు అందిస్తామన్నారు. ఐదేళ్ల పాటు 20 లక్షల ఉద్యోగాలను అందిస్తామని హామీనిచ్చారు. ఎన్ని పోస్టులు విడుదల చేస్తున్నాం... పరీక్షలకు ఎంత సమయం ఇస్తున్నామన్నది కూడా చూడాలని చెప్పారు. జనసేన- టీడీపీ రా కదలిరా సభలో చంద్రబాబునాయుడుతో మాట్లాడుతూ జిల్లా నుంచి వలసల ఎక్కువగా ఉంటున్నాయని చంద్రబాబు దష్టికి తెచ్చామన్నారు. యువత భవిష్యత్ కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్రస్టీరియల్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తమని వివరించరు. అలాగే కోస్టల్ కారిడార్‌ను అభివద్ధి చేస్తే మత్స్యకారులు అభివద్ధి చేందే వీలుటుందని వివరించారు. చంద్రబాబును తిట్టడానికే సమవేశాలు నిర్వహిస్తారు తప్ప ప్రజా సమస్యలపై ఏనాడైనా ప్రభుత్వం స్పందించిందా అని ప్రశ్నించారు. మొదటిసారి ఓటు వేసే యువవత ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం మనకు కల్పించాన హక్కును సక్రమైన మార్గంలో వినియోగించుకోవాలని సూచించారు. ఐదేళ్లలో జగన్ చేసిన అరాచకాలను ప్రజలకు వివరించారు. ప్రతీ ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పీఎంజెబాబు, మెండ దాసు, మెట్ట సుజాత, అనెపు రామకష్ణంనాయుడు, భాస్కర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యసేవలందించాలి

- కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్

విశాలాంధ్ర-జి.సిగడాం : ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలని కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డాక్టర్ రెడ్డీస్‌వారి ఆర్థిక సహకారంతో ఆధునిక రించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిఈఓ షమిక్ త్రిహాన్ కలిసి పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలనే ఉద్దేశ్యంతో మారుమూలలో ఉన్న పిహెచ్ సిలను సుందరీకరణ చేసి, అన్ని ఆధునిక సౌకర్యాలతో, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు అభివృద్ధి చేసారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలానే లేబర్ రూమ్ మరియు లేబరేటరీలను అత్యాధునిక సదుపాయలు కల్పించారని, ఉచితంగా రక్త పరీక్షలు మరియు ప్రసవాలు చేస్తారని వీటిని ప్రజలు వినియోగించు కోవాలని తెలిపారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిఈఓ షమిక్ త్రిహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఇదే స్థాయిలో ఆధునికరించామని మరొక 9 పిహెచ్‌సిలు పనులు నవీనికరణకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ హెడ్-హెల్త్, న్యూట్రిషన్ సత్తి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్‌కి ప్రసవాలు జరుపటానికి, అత్యవసర చికిత్సలు అందించటానికి కావలసిన నైపుణ్య శిక్షణను అందిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ సీనియర్ డైరెక్టర్ కెవిఎస్ఎన్ రాజు, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రణవ్ కుమార్ చౌదరి, డాక్టర్ రెడ్డీస్ ప్రతినిధిలు జోగారావు, దీపక్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ మీనాక్షి, రెవెన్యూ డివిజనల్ అధికారి సి.హెచ్.రంగయ్య, తహసీల్దార్ నిర్మల, యంపిపి సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు వెంకట రమణ, సర్పంచ్ ఈశ్వరమ్మ, యంపిటిసి కీర్తి, తవుడమ్మ మెడికల్ ఆఫీసర్ యస్వంత్, సుమబిందు, సిహెచ్ఓ శివప్రసాద్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిబ్బంది సురేష్, అనీల్‌కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విద్యాదీవెన కింద రూ.35.17 కోట్ల నిధులు జమ

- కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జగనన్న విద్యా దీవెన క్రింద జిల్లాకు రూ. 35.17 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయి. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డి కృష్ణా జిల్లా, పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా అందించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ఏ సమస్యనైనా అధికమించాలన్నా విద్య ఉండాలన్నారు. తోటి విద్యార్థులకు తెలియజేయాలని చెప్పారు. సివిల్ సర్వీసెస్ కు చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు. డిగ్రీ తర్వాత సివిల్ సర్వీసెస్ కు ఉన్న పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రభుత్వం బిడ్డ పుట్టిన దగ్గర నుండి విదేశీయ విద్య వరకు వివిధ పథకాలు అందజేయడం ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. అలాగే విద్యకు పేదరికం అడ్డుకాకూడదు అన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో తల్లుల ఖాతాల్లో డబ్బులు జమకానున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 50,945 మంది విద్యార్థులకుగాను 45,869 తల్లుల ఖాతాల్లో రూ. 35.17 కోట్లు నగదు జమ. జిల్లాలో 3,964 ఎస్.సి విద్యార్థులకు గాను 3,602 మంది తల్లుల ఖాతాల్లో రూ. 2,55,42,454/- లు, 1,335 మంది ఎస్.టి విద్యార్థులకు గాను 1,245 మంది తల్లుల ఖాతాల్లో రూ. 71,26,307/-లు, 43,179 మంది లిబి.సిలి విద్యార్థులకు గాను 38799 మంది తల్లుల ఖాతాల్లో రూ. 30,00,54,904/- లు, 1,539 మంది లిఇ.బి.సిలి విద్యార్థులకు గాను 1,433 మంది తల్లుల ఖాతాల్లో రూ. 1,11,56,397/- లు, 158 మంది లిముస్లిం మైనారిటీలి విద్యార్థులకు గాను 138 మంది తల్లుల ఖాతాల్లో రూ.9,51,587/- లు, 747 మంది లికాపులి విద్యార్థులకు గాను 703 మంది తల్లుల ఖాతాల్లో రూ. 67,23,633/-లు, 23 మంది లిక్రిస్టియన్ మైనారిటీలి విద్యార్థులకు గాను 22 మంది తల్లుల ఖాతాల్లో రూ.2,11,943/- లు జమచేశారన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జగనన్న విద్యా దీవెన నమూనా చెక్కును విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, శ్రీశైన కార్పొరేషన్ డైరెక్టర్ డి.పి.దేవ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విశ్వమోహన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ, ట్రైబుల్ వెల్ఫర్ అధికారి శ్రీనివాస్ పలు కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఉన్నతమైన స్థానంలో నిలవాలి

వన్‌టౌన్ ఎస్ఐ బలివాడ. గణేష్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ప్రతీ విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నతమైన స్థానంలో నిలిచి కళాశాలకు, తల్లితండ్రులకు, మంచి పేరుప్రఖ్యాతులు తేవాలని ఎస్.ఐ బలివాడ గణేష్ అన్నారు. స్థానిక ఎనభై అడుగుల కూడలి వద్దగల కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మదర్స్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం వన్‌టౌన్ ఎస్.ఐ బలివాడ. గణేష్ పాల్గొని మాట్లాడుతూ నేటి యువతరం విద్యార్థినీ, విద్యార్థులు సరైన అవగాహన లేక తప్పటడుగులు వేస్తున్నారని, ఆలోచన రాహిత్యంతో క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలతో తమ జీవితాలని నాశనం చేసుకుంటున్నారని, చదువుని నిర్లక్ష్యం చేస్తూ, మత్తుపదార్థాలకు అలవాటుపడి, తెలిసీ, తెలియని వయసులో కలిగే ఆకర్షణలకులోనై అదే జీవితమనుకోవటం సరికాదని, తల్లి తండ్రుల మాటలని వింటూ, గురుదేవో భావ అన్న పదానికి ఎవరైతే విలువనిస్తారో, వాళ్ళు తప్పకుండ విజయం సాధిస్తారన్నారని, మీకు చక్కటి వేదికగా కాకినాడ ఆదిత్య కళాశాల దొరకటం కూడా ఒక అదృష్టమని, ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కలిపించారు,అదేవిదంగా నేను చదువుకు ప్రాముఖ్యత ఇస్తానని, ఎవరైనా విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత చదువులకు లేక గ్రూప్స్ ప్రిపరేషన్ కు ఆర్థికంగా వెనుక ఉంటె అలాంటివాళ్ళు చక్రవర్తి లేదా శివశంకర్ ద్వారా తనని సంప్రదిస్తే, తన పూర్తి సహాయ సహకార్యాలు అందిస్తానన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ కే. శివ శంకర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో యువత ప్రతీ చిన్న విషయానికి, ఎక్కువగా ఆలోచిస్తూ ప్రాణాలను తీసుకుంటున్నారని, ఇది మంచి నిర్ణయం కాదని, తల్లి తండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వాళ్ళను దృష్టిలో పెట్టుకొని బాగా చదువుకొని ఉన్నతస్థానంలో ఉండాలని ఆకాంశించారు. కళాశాల డైరెక్టర్ బరాటం శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ యువతకు అవగాహన కలిగించి, విద్యార్థులలో మార్పును తీసుకురావటానికి దోహదపడుతున్న స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ రోజు అవగాహన కార్యక్రమంలో భాగంగా మదర్స్ లవ్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ సుప్రజ రౌత్ చేస్తున్న కార్యక్రమాలను ప్రతినిత్యం పలు పత్రికలలో చూస్తున్నామని అభినందించారు. ఫౌండర్ ప్రెసిడెంట్ సుప్రజ మాట్లాడుతూ వీలైనంత అవగాహన కార్యక్రమాలను నిర్వహించి యువతలో మార్పును తీసుకురావటమే ధ్యేయమన్నారు. అనంతరం ముఖ్య అతిధిని కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, మథర్స్ లవ్ ఫౌండర్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవగాహన కార్యక్రమ నిర్వాహకులు, జేసిఐ శ్రీకాకుళం మెయిన్ వైస్ ప్రెసిడెంట్ ఉర్లం శివ తేజ, కళాశాల యాజమాన్యం,మథర్స్ లవ్ ఫౌండేషన్ సభ్యులు డోకి శ్రావణ్, జిల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ జాడ సాయి, నవతరం సేవ సంగం వైస్ ప్రెసిడెంట్ నంది. ఉమా శంకర్, ధర్మాన మోహన్ వంశీ, బలివాడ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

- తృణమూల్ కాంగ్రెస్ నేతను వెంటనే అరెస్టు చేయాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర-అరసవల్లి: సందేశ్‌ఖలీ ఘటనపై బాధ్యత వహిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని తక్షణమే భర్తరఫ్ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలో సందేశ్‌ఖలీ ఘటనకు నిరసనగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై అకత్యాలను అరకట్టాలని షేక్ షాజహాన్‌ను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిందితులను కొమ్ముకాయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్ మహిళలపై దారుణంగా అఘాయిత్యాలకు పాల్పడి సభ్య సమాజం తలదించుకునేలా భరితెగిస్తుంటే అక్కడి తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత కావడంతో.. రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలికి రక్షణ కల్పించారన్నారు. దీనిపై స్థానిక ప్రజలు ఆగ్రహం చెంది.. న్యాయ వ్యవస్థను ఆశ్రయిస్తే.. వారికి కూడా బెదిరించిన ఆ నాయకుడుపై చర్యలు తీసుకోవడానికి చివరకి కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయని వివరించారు. దీంతో.. చేసేది లేక రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చూపి పైశాచిక నాయకుడికి రక్షణగా నిలిచిందన్నారు. దీంతో అక్కడి ప్రజలు ఆగ్రహం చెంది తృణమూల్ కాంగ్రెస్ అరాచకత్వానికి నిరసనగా దేశంలోని అన్నిచోట్ల దిష్టి బొమ్మ దగ్ధం చేసి.. నిరసన తెలుపుతున్నారని చెప్పారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ సీఎం మమతా బెనర్జీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపీ నాయకులు జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వర రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర సెల్స్, డిపార్ట్ మెంట్స్ కో - ప్రముఖ్ పైడి వేణుగోపాలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జీ, శవ్వాన ఉమామహేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యుడు చల్లా వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పాతిన గడ్డయ్య, పేడాడ సూరపు నాయుడు, శవ్వాన వెంకటేశ్వరరావు, గురుగుబెల్లి వెంకటరావు గద్దు భాగ్యలక్ష్మి, కోరాయి బాల కృష్ణ, కొనుతుల మనెమ్మ, మంగి లక్ష్మీ రెడ్డి, బూరె నరేంద్ర చక్రవర్తి, కిల్లి లక్ష్మణరావు, కరుకోల రామారావు, రావాడ పురుషోత్తం, సాధూ కిరణ్ కుమార్, సాధూ మల్లేశ్వర రావు, కోరాడ అప్పల రాజు, సింగుపురపు వెంకట రమణ, చింతాడ అప్పారావు, పూజారి చల్లయ్య, ప్రసాద్, సరళ, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అత్యుత్సాహం తగదు... 2 టౌన్ పోలీసు స్టేషన్ నుండి జిల్లా అధ్యక్షుడు బిర్లంగి... శాంతియుతంగా తమ నిరసనను తెలియజేస్తుంటే పోలీసులు అరెస్టుచేసి తప్పు పట్టిన వాహనంలో తమను పోలీస్‌స్టేషన్‌కు తరలించడం తగదని బీజేపీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి రోడ్లపై ఈడ్చుకుంటూ వెళ్లి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. 2వపట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించి 151 సెక్షన్ కింద అరెస్ట్ చేశారని పోలీసుల అత్యుత్సాహం తగదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి ఘటనలు పోలీసులపై ఉన్న నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందన్నారు.

వైసీపీలో అసమ్మతి... సమావేశానికి పాతపట్నం ముఖ్య నేతలు దూరం

తనకే మరోసారి టికెట్ అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-కొత్తూరు : శుక్రవారం పాతపట్నంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన, పార్టీ ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి చిన్న శ్రీనివాస్ రావు, వైసీపీ సీనియర్ నాయకులు పాలవలస రాజశేఖర్, ఏం.ఎల్.సి విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు. పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న సభలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెండోసారి పాతపట్నం పార్టీ టికెట్ తనకే వస్తుంది. పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి, పార్టీ పెద్దలకు తనపై నమ్మకం ఉందన్నారు. కాగా పాతపట్నం వైసీపీ టికెట్‌ను కొత్తూరు వైస్ ఎంపీపీ, జిల్లా వైసీపీ కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు గట్టిగా ఆశిస్తూ తన ప్రయత్నాలు సాగిస్తున్నారు. పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి తప్పా, పార్టీకీ రోల్‌గా ఉన్న వైసీపీ రాష్ట్ర నాయకులు అందరిని కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతి విజయానికి కృషి చేసినవారిని ఆమె దూరం పెట్టింది. కొందరు పార్టీ నాయకులపై కేసులు పెట్టింది. ఆమెకు మళ్ళీ టిక్కెట్ ఇస్తే కచ్చితంగా వ్యరేకిస్తామని పార్టీ పెద్దలకు పదే పదే ఎమ్మెల్యే రెడ్డి శాంతి అసమ్మతి నాయకులు ఫిర్యాదులు చేశారు. సోషల్ మీడియాలో కొంతకాలంగా పోస్టులు పెడుతున్నారు. అయినా పాతపట్నం వైసీపీ టిక్కెట్ మరోసారి ఎమ్మెల్యే రెడ్డి శాంతికి అని ఆమె చెప్పడం ఏమిటని అసమ్మతి వర్గం అంటుంది. కాగా పాతపట్నం వైసీపీ సమావేశంలో పాల్గొని ప్రసంగించిన ముఖ్య నాయకులేవరు రెడ్డి శాంతికే మరోసారి పాతపట్నం వైసీపీ టిక్కెట్ అని చెప్పకపోవడం విశేషం. తమకు అవకాశం రాకపోతుందా? అన్న మెరుపు లాంటి ఆశ అసమ్మతివర్గంలో, ఆశావహులు లోతుగెడ్డలో ఉంది. అనూహ్య రాజకీయ పరిణామాలు జరిగితే తప్పా పాతపట్నం వైసీపీ టికెట్ సిట్టింగ్ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతికే దక్కే ఛాన్స్ ఎక్కువ అని పరిశీలకులు భావిస్తున్నారు.

జగనన్న పథకాలకు ప్రపంచ దేశాలే గర్విస్తున్నాయి : స్పీకర్

విశాలాంధ్ర-పొందూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పల్లె ప్రగతి బాటలో పరుగులు తీయిస్తూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించే జగనన్న పథకాలకు ప్రపంచ దేశాలు గర్విస్తున్నాయని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. లోలుగు గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఎల్లవేళలా మీ వ్యక్తిగా మీతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు. సమస్యలు ఉంటే ఈ క్షణంలోనే పరిష్కారం చేస్తాను. వెంటనే వెల్లడించాలని కోరారు. అవ్వ తాతల ఆనందమే సర్కారు ధ్యేయమని భుజం తట్టి ధైర్యాన్ని ఇచ్చారు. ఆమదాలవలస నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పథకాలు శరవేగంగా అందిస్తున్నామన్నారు.జల జీవన మిషన్ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు కల్పించాం.గ్రామాల్లో ప్రతిపాదించిన ప్రతి చోటా రోడ్లు కాలువలు వేయించాం.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృత సేవలు అందుబాటులోకి తెచ్చాం. వెల్నెస్ సెంటర్ ద్వారా పల్లెల్లో ప్రాథమిక వైద్యం కల్పిస్తున్నాం. అందరికీ విద్యా వైద్యం వ్యవసాయానికి పెద్ద పీట సంకేమ పథకాలు అమలులో రాజకీయాలకు అతీతంగాపేద ప్రజలకు అందించే ధ్యేయంగా కృషి చేసే ప్రభుత్వం తమదేనన్నారు.బడుగు బలహీన రైతు కూలి, శ్రామిక వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్న దృశ్య మరోసారి పేదల పాలనకు మీరే సారదులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిధి కిల్లి ఉషా నాగేశ్వరరావు, జడ్పిటిసి లోలుగు కాంతారావు,మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, రాష్ట్రవైసీపీ వాణిజ్య విభాగ్ ప్రధాన కార్యదర్శిబండారు జై ప్రతాప్ కుమార్, మండల నలుమూలల నుండి కదలి వచ్చిన మండల స్థాయి నేతలు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వందరోజుల 'ఉపాధి' పనిదినాలే లక్ష్యంగా విధులు నిర్వహించండి

- డ్వామా పిడి గంటా వెంకట చిట్టిరాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలోని అన్ని మండలాల్లోనూ సిబ్బంది క్షేత్రస్థాయిలో వేతనదారులకు 100 రోజుల పని దినాల కల్పనే ఏకైక లక్ష్యంగా విధులు నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గంటా వెంకట చిట్టిరాజు ఆదేశించారు. శుక్రవారం డ్వామా కార్యాలయంలో ఏపీడీలు, అన్ని మండలాల ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లతో ఉపాధి హామీ పథకం పనుల ప్రగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటికే 70 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలకు 100 పని దినాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1,16,108 వంద రోజుల పనిదినాల కల్పన జిల్లా లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని చేరుకోనట్లయితే సిబ్బందిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే జిల్లా ఉపాధి పనుల కల్పన, నిబంధనలు అమలు వంటి అంశాల్లో ముందంజలో ఉందని సిబ్బందికి కితాబు ఇచ్చారు. సిబ్బంది అందరూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీల సంఖ్యను మరింత పెంచాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. సగటు వేతనం పెరగాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో సగటు పని దినాలు కూడా ఎక్కువగా ఉండేలా దృష్టి సారించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో ఉపాధిని కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో రెండు పూటలా పనులు జరగాలని, అదే సమయంలో స్థానిక జాబ్ కార్డుదారులకు ఉపాధి కల్పించవలసిన మేరకు పనులు గుర్తించి, అంచనాలను ఈనెల 4వ తేదీ లోపు జిల్లా కార్యాలయానికి పంపించాలన్నారు. ఉపాధి పథకం అమలకు సంబంధించి స్పందన కార్యక్రమంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండలాల స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కార్యక్రమం పర్యవేక్షణ అధికారి కె.వి అప్పలనాయుడు, ఏపీడీలు పి రాధ, శైలజ, జి హరిత, లోకేష్, మురళీకృష్ణ, 30 మండలాల ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడు పేట పంచాయతీ నుంచి శుక్రవారం రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో పలువురు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు పి.బాలకృష్ణ, పి.వెంకటేష్, కె.ప్రశాంత్, జి.. హేమంత్, పి.కామరాజు, పి.రామకృష్ణ,జి. జగధీష్, .మేఘనాథ్, రామారావు, .లచ్చయ్య కాంతారావు,. రామయ్య, .దేవిప్రసాద్ లతో పాటు 20 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. అచ్చెన్నాయుడు నాయకత్వాన్ని నమ్మి తెదేపాలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీరు భీమారావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా భాస్కరరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి. భాస్కర్ రావు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఎలక్షన్ ప్రక్రియకు సంబంధించి అధికారులను ఒక జిల్లా నుండి వేరొక జిల్లాకు బదిలీ చేసే క్రమంలో భాగంగా మండలంలో ఇటీవల ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన కె.ఎస్. కొండలరావు ను లావేరు మండలానికి బదిలీ చేయగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న జి.భాస్కరరావును మెళియాపుట్టి మండలానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయానికి చేరుకొని పదవీ బాధ్యతలను స్వీకరించగా కార్యాలయ సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులు, పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు.

రావిపాడులో ఫ్రైడే - డ్రై డే నిర్వహణ

విశాలాంధ్ర-జలుమూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రావిపాడులో స్థానిక సచివాలయ ఏఎన్ఎం వి గౌరీ ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామములోని దోమలు గుడ్లు పెట్టే స్థావరాలైన వాటర్ ట్యాంకులు, వాటర్ టబ్బులు మరియు ఇండ్లలోని రుబ్బురోలులలో నిల్వ ఉన్న నీటిని తొలగింపు చర్యలు నిర్వహించారు. ఈ ప్రదేశాల్లో ప్రాణాంతక మలేరియా, డెంగ్యూ కారక దోమలు గుడ్లు పెడతాయని, వీటిలో నీటి నిల్వలు ఉండరాదన్నారు.

ఆరవ తరగతి కోసం అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-పోలాకి : ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి విద్యాభ్యాసం కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈదులవలస మోడల్ స్కూల్ 6వ తరగతి, (2024-2025)ప్రవేశానికి ఈ క్రింది అంతర్జాలం ద్వారా దరఖాస్తులు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. (హెచ్‌టీటీపీఎస్://ఏపీఎంఎస్.ఏపీ.జీవోవీ.ఇన్/ఏపీఎంఎస్) ఆన్‌లైన్ ఎస్సి ఎస్టీకి చెందినవారు రు.75/-ఓసి బిసి వారు రు 150/-లతో మర్చి 3నుండి 31లోగా దరఖాస్తులు చేసికోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈదులవలస ఆదర్శ పాఠశాలలో ఏప్రిల్ 21న ఉదయం10 గంటలు నుండి 12 గంటల వరకు జరిగే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని కోరారు. మరింత సమాచారం కొరకు ఈక్రింది ఇవ్వబడి నటువంటి 80082 82009, 9652730073 నంబర్లకి సంప్రదించాలని కోరారు.

సోంపేట : సోంపేట ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతిలో ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దుంపల చిన్నాజీవర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 75 రూపాయలు, ఓసి, బిసి విద్యార్థులు 150 ఫీజు చెల్లించి ఈనెల 3 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 21న మోడల్ స్కూల్‌లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

ఒత్తిడి లేమితో పది పరీక్షలు పదిలం

విశాలాంధ్ర-సోంపేట : విద్యార్థులు పరీక్షా సమయంలో ఒత్తిడి లేమితో పదవ తరగతి పరీక్షలు పదిలంగా రాయవచ్చని, భ్రాంతి విడనాడి వాస్తవిక విషయ గ్రహణ వైపు మొగ్గు చూపితే ఉత్తీర్ణత శాతం మెరుగౌతుందని ప్రముఖ మనోవికాస నిపుణులు విద్యార్థులకు హితబోధ చేశారు. శుక్రవారం మండలంలోని గొనకపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు పి.సూర్యప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రులు విద్యార్థులకు వారధిగా నిలవాలి అనే అంశంపై మాట్లాడుతూ పరీక్షా సమయంలో సాత్విక ఆహారం, మెరుగైన ఆరోగ్యం, నిద్ర, సమయపాలన, ప్రశాంత వాతావరణం అవసరమని తల్లిదండ్రులను సూచించారు. పది తర్వాత పక్కా ప్రణాళికతో ఉన్నత విద్యవైపు దృష్టిసారించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఆరోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర-సోంపేట : ప్రతిఇంటికి ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. సోంపేట 3వ సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహకారంతో నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనారోగ్యం బారిన పడి ఆస్తులు కూడా అమ్ముకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. అనేక మంది రోగులకు సర్పంచ్ నగిరి ప్రభావతమ్మతో కలిసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పొందూరు సిరమయ్య, జక్కం రమేష్, తంగుడు సురేష్, ఈశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి నన్ను గెలిపించండి : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు నాకే ఉందని, ప్రతి పక్షపార్టీలకు నేటికీ అభ్యర్థులు కూడా లేరని పాతపట్నం నియోజకవర్గం రెడ్డి శాంతి అడ్డా అని రెండో సారి నన్ను అత్యధిక మెజారిటీ తో గెలిపించండని ఎమ్మెల్యే శాంతి పిలుపు నిచ్చారు. శుక్రవారం పాతపట్నంలోని ఎం ఎస్ కె ప్లాజా లో బూత్ కమిటీ అధ్యక్షులు, వైస్సార్సీపీ నాయకులతో ఎమ్మెల్యే శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ 2024లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు మనమంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. రెడ్డి శాంతి నియోజకవర్గంనకు సేవ చేయడానికి వచ్చారు గాని కొంతమందిలా వనరులను దోచుకోవడానికి రాలేదని, జిల్లాలో ఖచ్చితంగా 8అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానం ఖచ్చితంగా గెలుచుకుంటామని శ్రీకాకుళం వైస్సార్సీపీ పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎవరికి టికెట్ ఇస్తే వారికే మద్దత్తు ఇవ్వాలిగాని పార్టీలో పదవులు అనుభవిస్తూ పార్టీకి ద్రోహం చేయొద్దని వైస్సార్సీపీ రెబల్ నాయకులను ఉద్దేశించి జిల్లా డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు అన్నారు. 99 శాతం హామీలు అమలు చేసిన పార్టీ ఏదన్నా ఉందంటే అది ఒక్క వైస్సార్సీపీ పార్టీయేనని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ అధ్యక్షులు పాలవలస రాజ శేఖరం, ఎంఎల్‌సిలు దువ్వాడ శ్రీనివాస్, పాలవలస విక్రాంత్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస్‌రావు, నియోజకవర్గ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపిఎం అక్రమాలపై చర్యలు చేపట్టండి

- టిడిపి సమన్వయ కర్త గొర్రెల రాము

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండల మహిళా సమైక్య ప్రతినిధి ఏ పి యం అక్రమాలపై చర్యలు చేపట్టాలని జొన్న వలస క్లస్టర్ పరిధి దన్నానపేట కు చెందిన గొర్రెల రాము ఆరోపించారు. ఆముదాలవలస మండలం వెలుగు డిఆర్డిఏ ఆఫీస్ ఫిర్యా దు చేసినప్పటికీ చర్యలు లేవని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి సి సి ఎస్ గా పనిచేస్తున్న ఉమా లక్ష్మి ని అడ్డం పెట్టుకొని తనకు అనుకూలంగా వ్యవహరించకపోతే వారి ఖాతాలు రికార్డులు సక్రమంగా లేవని రిమార్కులు రాయాలని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీకి అనుకూలంగా పనులు చేస్తున్నారు. వేరే వాళ్ళు ఎవరు వచ్చినా ఎటువంటి పనులు కూడా చేయడం లేదు. డ్వాక్రా సంఘాల్లోని లావాదేవీలను వారి ఇష్టానుసారం జమ చేసుకుంటూ ప్రశ్నిస్తే భయపెడుతున్నారని విమర్శించారు. అధి కార పార్టీ అండదండలు చూసుకొని ఏపిఎం కూర్మా రావు వైసీపీ పార్టీ వాళ్లకు తప్పించి మిగతా పార్టీ వాళు ఎవరు వచ్చినా సరే ఎటువంటి పనులు చేయలేము అన్నట్టు మాట్లాడుతున్నారని వివరించారు. డ్వాక్రా మహిళలు మా పనులు ఎందుకు చేయడం లేదు అని ప్రశ్నిస్తే, మీరు వైసీపీకి ఓటు వేస్తే మీ పనులు చేసి పెడతాం లేకపోతే చేయ మని బెదిరిస్తున్నారు. డ్వాక్రా సభ్యుల్ని భయ పెడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ఏ ఒక్క పథ కాన్ని మీ ఖాతాలో జమ చేయడం జరగదని చెబుతున్నారని ఆరోపించారు. ఇటీవల మండల సమావేశంలో ఎంపీటీసీ సూర్యం ప్రశ్నించినప్పటికీ ఏపీఎంలో ఎటువంటి మార్పు రాలేదని వాపోయారు. డిఆర్డిఎ అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి చర్యలు చేపట్టాలని కోరారు.

వైసిపి చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా : 'తమ్మినేని' సవాల్

- వేదిక ఎక్కడైనా.. తగ్గేదేలే
- 'కూన' రవికుమార్ ప్రతి సవాల్

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఈ ప్రభుత్వ పాలనలో అభివృద్ధిపై ప్రతిపక్ష పార్టీ నాయకుడు చర్చకు సిద్ధమేనా అని శాసనసభాపతి తమ్మినేని సీతారాం కనుగులవలసలో గురువారం జరిగిన సభలో సవాల్ విసిరారు. అందుకు దీటుగానే స్పందించిన ప్రతిపక్ష నాయకుడు మాజీ విప్ రవికుమార్ వేదిక ఎక్కడో నిర్ణయించాలని తెలుగుదేశం పార్టీ తరఫున తగ్గేదేలె అని ప్రతి సవాల్ విసిరారు. ఇరువురు నాయకులు ఒకరిపై ఒకరు అభివృద్ధి అక్రమాలు విధ్వంసం మీ హయాంలో అంటే కాదు మీ హయాంలోనే అని విమర్శలకు పదును పెట్టారు. 2014లో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి 2019 నుండి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవి ఐదేళ్ల కాలంలో ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి పై టిడిపి నాయకులు బహిరంగ చర్చకు రావా లని సవాల్ చేశారు. టిడిపి హయాంలో వేసిన రహదారులు బీటలు వారాయని పొందూరు బూర్జ సరుబుజ్జిలి ఆముదాల వలస మండలాల్లో వైసిపి హయాంలో వేసిన రహదారులు చూడాలని టిడిపి నాయకు లను కోరారు. ఏది ఏమైనప్పటికీ రానున్న రోజుల్లో జరిగే ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు తిరిగి ఎన్ను కుంటారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ విషయమై టిడిపి నాయకులు రవికుమార్ స్పందిస్తూ సీతారాం మీద ఉన్న అవినీతి అక్రమాలపై చర్చించేందు కు నేను సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఆమదా లవలస లో గాని నియోజకవర్గంలోని ఏ గ్రామంలో నైనా కానీ ఎక్కడైనా కానీ చర్చించేందుకు నేను తయారుగా ఉన్నానన్నారు. సీతారాం ఇసుక దోపిడి మీద చర్చించడానికి నేను సిద్ధం, సీతారాం దౌర్జన్యాల మీద చర్చించేందుకు నేను సిద్ధం, వైసీపీ ప్రభుత్వం చేస్తు న్న విధ్వంసాలు పైన చర్చించేందుకు నేను సిద్ధం అంటూ ప్రతి సవాల్ విసిరారు. రాను న్న ఎన్నికల్లో వైసీపీని అదఃపాతాళానికి తొక్కేందుకు ప్రజలు సిద్ధంగానే ఉన్నారని వ్యంగ్యాస్త్రం విసిరారు. నేతల సవాళ్లు ప్రతి సవాళ్లు పైన ప్రజలు పలు విధాలుగా చర్చిం చుకుంటున్నారు. వారి వారి అభిమా నాలను చాటుకుంటూ విమర్శలు ఎక్కు పెడుతున్నా రు. ఇటీవల అనపర్తిలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల మధ్య జరిగిన వివాదం తార స్థాయికి చేరింది. వారు కూడా వేదిక నిర్ణ యించి బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటన చేసేసరికి, ఇరువురి ఇల్లు వద్ద పోలీసులు పహారా కాశారు. దీంతో వారి ఇరువురు విమర్శలతో ప్రజలకు పూనకం వచ్చేలా ఘాటు విమర్శలు చేస్తున్నారు. బావా బావమరిదిల మధ్య నిత్యం జరిగే చర్చలు ఇవ్వని ప్రజలు తీసి పడేస్తున్నారు. వారి హయాంలో 27 లారీలు వంశధార లో మునిగిపోతే అది ఇసుక దోపిడీ కాదా అని కొంతమంది ప్రజలు విమర్శిస్తున్నారు. లింకు రోడ్లన్నీ బాగు చేసామని ఊదరగొడుతున్న వైసీపీ నాయకులు శ్రీకాకుళం ఆముదా లవలస రోడ్డు మార్చేంటని ప్రశ్నిస్తున్నారు. ఆముదాలవలస లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు కొట్టిపడే స్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రానున్న ఎన్నికలకు వారి వారి కార్యకర్తలను సమాయత్త పరుస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ రెగ్యులైజేషన్ చెయ్యాలి

విశాలాంధ్ర-గార: వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ రెగ్యులైజేషన్ చేయడంతో పాటు వారి వివరాలను "నిధి.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్" పోర్టల్‌లో నమోదు ప్రక్రియలో భాగంగా జిల్లాలలో జీవో ఎం ఎస్ నెంబర్ 1207 కింద అపాయింట్మెంట్ చేసిన వారి వివరాలు కూడా నమోదు చేయవలసిందిగా ఏపీజీసీఇఫ్ యూనియన్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలనే ఆలోచనలో భాగంగా జీవో. నెంబర్ 114ను విడుదల చేస్తూ రెగ్యులైజేషన్ ప్రక్రియ శాఖల వారీగా 10,117 మందిని అర్హులుగా గెజిట్ చేసి మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. దానికి అనుగుణంగా వైద్యారోగ్య శాఖ నందు 3,268 మందిని అర్హులుగా వివిధ కేడర్ల ఉద్యోగుల రెగ్యులైజేషన్ కోసం మార్గదర్శకాలను కూడా విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్ వివరాలను "నిధి.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్" పోర్టల్ ద్వారా నమోదు చేయుటకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని సంబంధిత జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయడం జరిగినదని వివరించారు. కానీ ప్రస్తుతము అన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయముల నందు జీవో ఎం ఎస్ 1207 కింద రిక్రూట్ అయిన 966 మంది ఎంపిహెచ్‌ఏ (ఎం) ఉద్యోగులను నమోదు చేసుకోలేదని తెలిపారు . దానికి కారణం కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ జీ ఓ ఎం ఎస్ నెంబర్ 1207 కింద అపాయింట్ అయిన వారి వివరాలను నమోదు చేయకుండా నిలుపుదల చేయమని,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలపడం అయినదని వెల్లడించారు. అన్ని జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నమోదుకు అంగీకరించడంలేదని అన్నారు. 2002 డిఎస్సి ద్వారా 2003, 2006 పదవతరగతి ఎంపిహెచ్‌ఏ (ఎం)లను కోర్టు ఉత్తర్వులు మేరకు రిక్రూట్ చేయడం జరిగినదని, అప్పటినుండి ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని గుర్తుచేశారు. మరల పదవతరగతి అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు రిక్రూట్మెంట్ రిఫ్రెష్ చేసి జీఓఆర్టి నెంబర్ 273 ప్రకారము మిగిలిన ఇంటర్, పదవతరగతి అర్హతగల వారిని కొనసాగిస్తామన్నప్పటికి అప్పటి ప్రభుత్వం దాదాపు 1200 మందిని తొలగించారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తొలగించిన ఎంపిహెచ్‌ఏ (ఎం)వారు 1200 మంది 455 రోజులు ఇందిరా పార్కులో ధర్నాలు నిర్వహించగా, అప్పటి ప్రభుత్వం నియమించిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఒప్పించి తిరిగి అందర్నీ విధుల్లోకి తీసుకునే విధంగా జీవో ఆర్టీ నెంబర్ 1207 ఇవడం జరిగిందని పేర్కొన్నారు. తద్వారా అప్పటినుంచి ఉద్యోగాల్లో కొనసాగుతున్నారన్నారు. కొంతమంది నిరుద్యోగులు డి ఎస్ సి రాసిన వాళ్ళు ట్రిబ్యునల్ ఓఏ. 7441 డిటి 28/11/2013 నందు హైకోర్ట్ డబ్ల్యూపి 38060/2013 నందు వేయడం జరిగిందని, హై కోర్ట్ వారు జీవో ఆర్ టి 1207 క్రింద రిక్రూట్ అయిన వాళ్లని ఇబ్బంది పెట్టకుండా, వాళ్లకంటే ఎవరైనా మెరిట్ వాళ్లు డియస్సీ లో ఉంటే సాంక్షన్ పోస్టు ఖాళీగా ఉన్నందున వారిని నియమించమని కోరారని, దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమలుపరిచిందన్నారు. ప్రస్తుతము ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎంఎస్ నెంబర్ 114 ప్రకారము జీవో ఆర్టీ నెంబర్ 1207 కింద నియమితులైన ఎం పి హెచ్ ఏ అందరూ అర్హులేనని 2013 నుండి తిరిగి అదే ఉద్యోగములో అదే రోస్టర్ పాయింట్ నందు, అదే ప్లేస్‌లో ఇప్పటివరకు కొనసాగుతున్నారని తెలియజేసారు. ప్రభుత్వం ఇచ్చిన రెగ్యులైజేషన్ జీవో నందు 2/06/ 2014 కన్నా ముందు ఉద్యోగాల్లో ఉన్నారు కూడా నేటి వరకు కొనసాగుతున్నారని పేర్కొన్నారు. కావున 20 సంవత్సరం నుండి పనిచేస్తూ రెగ్యులైజేషన్ కోసం ఎదురు చూస్తూ ఎన్నో పోరాటాల విన్నపాలు ద్వారా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా రెగ్యులైజేషన్ కలను సాధించుకున్నమ్మన్నారు. ఇటువంటి సందర్భంలో కొందరు వ్యక్తులు జీవో ఆర్టి నెంబర్ 1207 కింద రిక్రూట్ అయిన వారి విషయములో కొంతమంది అపోహలను సృష్టించి అనవసరమైన గందరగోళానికి గురి చేయుట భావ్యం కాదని, న్యాయంగా అందరూ అర్హులని ప్రభుత్వాన్ని కోరారు. జీవోఆర్టీ నెంబర్ 1207 కింద నియమితులైన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ (మేల్) వారందరినీ పోర్టల్ నందు నమోదు చేసి వారి రెగ్యులైజేషన్ చేయాలని ప్రకటనలో ఏపీజీసీఇఫ్ కో-చైర్మన్ రట్టి శ్యాంసుందర్ ప్రభుత్వాన్ని కోరారు.